# జ్ఞానబోధిని

బ్రహ్మర్షి

## శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద
## పరమహంసవారిచే విరచితము

ప్రచురణ :

శ్రీ రామానంద యోగజ్ఞానాశ్రమము

(రిజిష్టర్డు)

కామన్నవలస -532 578

బాడంగి మండలం, విజయనగరం జిల్లా

భవానీపురం - విజయవాడ - 1

ఓం

గురుభ్యోనమ:

# జ్ఞా న బో ధి ని

కించిజ్ఞుడు జీవుడనియు, సర్వజ్ఞుడు పరబ్రహ్మ మనియు అందుచే మానవునిలోననున్న శక్తి జీవుడగుటవలన ఆశక్తికి పరిమితి కలదనియు కొందరు అభిప్రాయ పడుదురు. కించిజ్ఞత్వాది లక్షణములు గల .ఈవుడు పరబ్రహ్మము నుండి వేరుకాదు. అజ్ఞానముచేత గలిగిన, జీవ పరబ్రహ్మమనెడి భేదభావన నశించినందున, పైనచెప్పిన జీవుడే పరబ్రహ్మమగుచున్నది. అది ఎట్లనగా నదీజలము సముద్రములో కలసిన పిదప అది సముద్రజలముగా పరిణమించి, సముద్రమునకు గల మహాశక్తిని పొందుచున్నది; పిదప నదీజలమును పేరు ఎంతమాత్రము నుండజాలదు.

మరియు మానవునిలో నున్న ఈశ్వరుడువేరు. పరబ్రహ్మము వేరు అయినయెడల, పరబ్రహ్మము ఖండుడని చెప్పవలసి యుండును, కాని పరబ్రహ్మము సర్వవ్యాపిఅనియు - అఖండుడనియు సర్వశాస్త్రములు చెప్పుచున్నవి. అందుచే జీవుడున్న పరబ్రహ్మమున్న వేరుకాదు. తన్నుతానెఱగక, ఈ దేహమే తానని తలంచుటవలన గలిగిన బంధముచేత .జీవుడనియు బంధవిముక్తి గలిగినందున సదాశివుడనియు చెప్పబడును.''పాశబంధస్య జీవస్య్య పాశముక్త సదాశివ:''అని శాస్త్రప్రమాణము.

మరియు సర్వచరాచర ప్రపంచమును జ్ఞానులకు వశమైనట్లు విశ్వామిత్రుడు సృష్టిని చేయగలిగినట్లు, దూరదృష్టి,దూరశ్రవణము,జీవులయొక్క సూక్ష్మమగు మనస్సంకల్పము తెలిసికొనగలుగుట ఇటువంటి మహాశక్తులు జ్ఞానులకు గలుగుచున్నట్లు మనమెరుగుదుము.దీనికి కారణమేమన జీవునకు గల ఖండభావన నవించి అఖండు అగుటయే. మరియు జీవుడనగా సగుణుడు, పరబ్రహ్మము నిర్గుణుడు. ఈ నిర్గుణ బ్రహ్మమునుండియే సగుణబ్రహ్మము గలిగినది. అది యెట్లనగా, స్థంభించిన గాలికిని, చలనముగల గాలికిని అన్యోన్య సంబంధము గలిగియున్నది. గాన వేర్వేరుకాదు పేరునకు మాత్రమే వేరువేరుగా నుండును. అటులే సగుణ, నిర్గుణములను వేరుగాదు, గాన మానవశక్తి నుండి పరబ్రహ్మశక్తి వేరుకాదు. అందుచే మానవశక్తి పరిమితి కలది కాదు.

పరబ్రహ్మము అణువుకంటెను అణువనియు, అయణువును మహాశక్తి గలదనియు, అణువుకంటెను అణువు అగుటవలన దృష్టికి గోచరించదనియు, మనస్సుతో తలంచుటకుగాని వాక్కుతో పలుకుటకుగాని వీలులేనిది (ఆవాశ్రీక్షజ్మానసగోచరము) అని శ్రుతి పలుకుటకు కారణము.

మరియు స్థూల పదారథము నశించును. పరబ్రహ్మము స్థూలము కానందున దానికి నాశనములేదు. అందువలన, 'అస్థూల' 'నిత్య' అని శృతి చెప్పుచున్నది. కాని, కొందరు మందబుద్ధులు ''జీవుడు అణువనియు. అట్టి అణువులు పరబ్రహ్మము నుండి కలుగుచున్నవనియు కాబట్టి, యీజీవులకంటె పరబ్రహ్మము మహాశక్తికలదనియు అభిప్రాయపడుదురు. గాని అట్లయినయెడల అనేక అణువులు చేరినందున స్థూలపదార్థము ఏర్పడును. అందుచే పరబ్రహ్మము స్థూలపదార్థమని అంగీకరించి తీరవలయును. ఇందువలనను, ఇంకను అనేక కారణమువల్లను పైవాదము యుక్తముకాదు. ఒక దీపము నుండి అటువంటివి అనేక దీపములు వెలుగునట్లును, ఒక బీజమునుండి అనేక బీజములు కలుగునట్లును పరబ్రహ్మమును జీవుడును అగుచున్నవి కఠోపనిషత్తుగూడ ఇటులనే చెప్పుచున్నది.

ప్రకాశముచేతనే ప్రకాశమును తెలుసుకొనవలెను. ఎట్లనగా సూర్యకాంతిచేతనే మనము ప్రకాశవంతుడగు స్యూరిని ఎరుగగలుగుచున్నాము. కాని సర్వమును ఆత్మప్రకాశమువలననే ప్రకాశించుచున్నదిగాని స్వయముగా సూర్యునికి ప్రకాశములేదు. ''యేన సూర్యస్తపతి తేజ సేద్ధతస్యభాసాసర్శమిధంవిభాతి'' (శృతి) కాబటట్టి సూర్యునిలో నున్న ్రకాశమును, మనలోని ప్రకాశమును వేరుకాదు, గాన అంధుడు సూర్యుని చూడజాలునా అను సందేహముండ నవసరములేదు. అందుచే ప్రకాశమగుజ్ఞానముచేతనే ప్రకాశమగు పరమాత్మను తెలియనగును. తిమిరరోగము గలవాడు ఎట్లు యదార్ధమును గుర్తించజాలడో, అటులననే అజ్ఞానమనెడి తిమిర రోగముచే కప్పివేయబడిన ప్రకాశము గలవారలు యదార్ధముగాని, యదార్ధమునెరిగిన జ్ఞానులనుగాని గుర్తించలేరు.

తన్ను తానెరుగనివారు ఇతరుని ఎరుగజాలరు, ఎట్లన తన ఇంటిలోనున్న పదార్థమును తెలియనివారు, ఇతరుని యింటిలో అట్టి పదార్థమునను ఎట్లు తెలియగలరు. గనుక తననుతాను తెలిసికొనిన సర్వమును తెలిసికొనును. అందుచేత సర్వమును తానుగానే భావించును. ఏలనన,శరీరము నానా రూపములు గలిగియున్నది. గాని,అందున్న జీవుడు లేక ఋశ్వరుడు ఏకరూపమై ప్రకాశించుచున్నందున, ఈశ్వరుడే తానని ఎరిగిన యెడల అందరిలోను ఏకేశ్వరుని చూడగలుగును. ఈ విషయమును తెలిసికొనక దేహమే తానని తలంచుచున్న బుద్ధిహీనులు యదార్ధము నెట్లు తెలిపికొనగలులుదురు.

మరియు ఇంటిలో నివసించువాడు ఇల్లేతానని అభిమానించినయెడలవాడు మృగముకంటెనను హీనుడని చెప్పుటకు సందేహము లేదుగదా కావున ఇంటిలో నివసించుచున్నవాడు తాననియు. అందరి ఇండ్లలోను నివసించువాడు తానేయనయు తెలిసికొనిన యెడల తనకంటె అన్యములేదుగనుక అటివానికి పుత్రమిత్ర కళత్ర పశక్షేత్రాదులయందు మమతాహంకారాలుండవు. అందుచే ఎవనికి మమతాహంకారములుండునో అట్టివాడు పైన ఉదహరించిన ఇల్లే తానని తలంచి అభిమానించిన మృగమేనని మనుష్యుడుకాదు.

పైనచెప్పిన అజ్ఞానము లేక విపరీత జ్ఞానము కలుగుటకు కారణమేమనగా తననుతాను తెలిసికొనుటకు కావలసిన తెలివి లేక ప్రకాశము చాలకపోవుటయే. ఈప్రకాశము చాలకపోవుటకు కారణమేమనగా తనలోనున్న ప్రకాశమును,జ్ఞానమును,అగు జీవతక్తిలేక ఈశ్వరశక్తి తనలోనుండి చలించి పంచజ్ఞానేంద్రియములద్వారా బయటికి వ్యాపించి పోవుటయే.ఇట్లు ఈశ్వరశక్తి బహుముఖములుగా భిన్నమై వ్యాపించుటచే విపరీత జ్ఞానము కలుగుచుచున్నది. కొద్ది ప్రకాశముగల చీకటిలో త్రాటినిచూచి పామనియు.స్థాణువునుజూచి పురుషుడనియు భ్రమించుట సహజముగాని పట్టపగలు

అట్టి భ్రమ ఎవ్వరికిని కలుగదు. ఇందుకు కారణమేమనగా యదార్ధము నెరుగుటకు పగటియందు తగినంత ప్రకాశముండుటయును. చీకటియందు ప్రకాశము చాలకపోవుటయే. విగ్రహాదులను పూజించినందువలన గాని, యజ్ఞదానాది కర్మలను ఆచరించినందునగాని అజ్ఞానము(విపరీత జ్ఞానము) నశించి, జ్ఞానము కలుగునని ఎవ్వరైనను భోధించి దానిననే ఆచరించినయెడల అంధుడు అంధునికి దారిచూపినటులనే అగును. అది కేవలము నిష్ప్రయోజనము.జ్ఞానము లేక ప్రకాశముచేతనే అజ్ఞానము నశించును గాని తదితరమైన కర్మాదులవలన తన్నుతాను తెలుసుకోలేదని భగవద్గీతలోను, మాండ్యూక్యోపనిషత్తులయందున్ను, ఇంకను అనేక శృతి స్మృతులయందున్నూ చెప్పబడియున్నది. జ్ఞానేనతు తదజ్ఞానం
యేషాంనాశితు, మాత్మన: తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయుతి''మాం:-''అజేనాజంప్రబుధ్యతే''

రాత్రి కాలములో దీపము వెలిగించినయెడల దాని ప్రకాశము చలించి వ్యాపించినందున మనకు పుస్తకము చదువుటకు ప్రకాశము చాలక అందలి అక్షరములను గుర్తించుటకు శక్తి చాలక 'వ' అను అక్షరము 'ప' గాను 'న' అను అక్షరము 'స' గాను కనుపించును. అనగా విపరీత జ్ఞానము కల్గును.పైనచెప్పిన దీపముపై చిమ్నీ వేసినందున ఆదీపము చలించక ప్రకాశము ఇమడి యున్నందున అక్షరమును సరిగా గుర్తించగలుగుచున్నాము, ఆలాగుననే తనలోనున్న ప్రకాశము(జ్ఞానము) చలించి పంచ జ్ఞానేంద్రియముల ద్వారా బయటకు వ్యాపించినందున,తనను తాను తెలిసికొనుటకు ప్రకాశముచాలక ఈ దేహమే తాను అను విపరీతజ్ఞానము కలిగి పుత్ర మిత్ర కళత్ర ఓవిత్రాదుల యందు మమతాహంకారములు కలిగినవి, ఆ విపరీత జ్ఞానము నశించి పరమాత్మయే తానని తెలిసికొనుటకు తనలోనుండి బయటకు వ్యాపించిన ప్రకాశము చలించకుండ తనలో నిలుపవలెను. ఇట్లు ప్రకాశమును తనలో నిలుపుటకు చేయు ప్రయత్నమునకే ''కర్మ'' యని పేరు. కనుకనే జ్ఞానము కలుగుటకు కర్మ చేయవలెనని శాస్త్రాదులో చెప్పుటకు కారణము.

బాహ్య వ్యవహారమున్నంతకాలము తనలోనున్న యదార్ధమును తెలిసికొనజాలరు, ఎట్లనగా ఇంటి గుమ్మములో బహిర్ముఖంగా కూర్చున్నప్పుడూ, బాహ్యవస్తువులనే తెలిసికొనగలుగును గాని అదే సమయమున లోనున్న వస్తువులను తెలిసికొనజాలడు. అంతర్ముకుడై కూర్చున్నచో బాహ్యపదార్ధములను చూడజాలడు. గాని లోనిపదార్ధములను చూడగలడు. ఇవి రెండనూ ఒక వ్యక్తిచేత ఒకే సమయమున తెలిసికొనబడవు. అనగా రెండును అన్యోన్య విరుద్ధములైనందున లోక వ్యవహారమున్నంతకాలము యదార్ధమును తెలియజాలము. కాబట్టి సర్వకర్మ నివృత్తి వలననే జ్ఞానము లభించును. అట్టి జ్ఞానము అభించిన పిదప ఎట్టి విధమగు కర్మకును కారణముండదు. చేయువాడు చేయబడునది,అను భేదభుద్ధి జ్ఞానికి యుండజాలదు.

## (నాస్తిక ఖండన) —

పరబ్రహ్మము నామరూప రహితుడు అని చెప్పుట వలన అదిలేనిదని చెప్పుట యుక్తముగానుండునని కొందరు నాస్తికులు చెప్పుదురు. కాని అదృశ్యుడగుటచేత లేనిదిగా భావించుట యుక్తముకాదు,వాయువు స్థంభించినపుడు అది మనకు లేనిదిగా తోచినను, ఉండియేయున్నది. వాయువు లేనియెడల జీవకోటి నశించును,అట్లు సంభవించుటలేదు. కాబట్టి వాయువు న్నదని నిరూపించవలెను. అటులనే సత్తామాత్రమగు పరబ్రహ్మమున్నందుననే ఈ చరాచరా ప్రపంచమునకు ఆధారముకలదు. అదిలేనియెడల ఈ ప్రపంచమే లేదు. మరియు మనలో సత్తులేనియెడల మనము చనిపోవుచున్నాము. కాబట్టి ఈ జగత్తంతయు సత్తామాత్రమగు పరబ్రహ్మముపై ఆధారపడిఉన్నది-ఇంతేగాక,కారణములేనియెడల కార్యముండజాలదు. ఎట్లనగా ఘటపటాదులకు నిమిత్తకారణమై కుమ్మరివాడుండవలెను. అటులె ఈ చరాచర ప్రపంచమును కార్యమునకు కారణముండవలెను. దీనికి కారణము సత్తామాత్రమగు పరబ్రహ్మమే.

## సగుణ నిర్గుణము

నిర్గుణ బ్రహ్మమునుండి సగుణబ్రహ్మము గలిగినది. అది యెట్లనగా స్థంభించిన వాయువు నుండి చలనముగల గాలి గలిగినది. యెట్లనగా స్థంభించిన వాయువునుండి చలనముగల గాలి కలిగినను, అవి రెండును ఒకదానితో నొకటి సంబంధము కలిగియే యున్నది, కాని వేరుకాదు. నిర్గుణ బ్రభ్మమునుండి సగుణబ్రహ్మము కలిగినదనియు సగుణ నిర్గుణములు వేరుకాదనియు శాస్త్రాదులలో చెప్పుటకు కారణము.

మరియు, సూర్యునినుండివ్యాపింపబడిన కిరణము తననుండి వేరుకానట్లు సగుణ నిర్గుణములు వేరుకావు. సూర్యుడు ఆకాశమందు ఉదయించి తనకిరణములద్వారా క్రిందున్న భూలోకమందు ప్రకాశించినందున సమస్తజీవులోను వారి వారి పనులు చేసికొనుటకు ఎట్లు సహాయముగా నుండి, ఆయా పనులకును, తనకును సంబంభములేకుండయుండునో అట్లనే మనలో సహస్రారమందున్న మహాతేజస్సు అయిన పరమాత్ముని ప్రకాశము యొక నాడిద్వారా క్రిందున్న హృదయ కమలమునందు ఉదయించినట్లు బయటికి ప్రకాశించును. ఆప్రకాశమునకు చలనము గలిగిన యెడల మనస్సయి, శక్తిగా పర్మిఇంచి శరీరమంతట వ్యాపించి ఇంద్రియములను పనిముట్లతో సంబంధించినందున, ఇంద్రియాలు తమ తమ వ్యాపారము చేయుచున్నను, ఆ పనిముట్లయొక్క ప్రవృత్తితో తనకెట్టి సంబంధమును లేకుండగానుండును. పైన ఉదహరించిన వ్యాపకమునకు సగుణమని పేరు-అందువలననే ఇవి పరమాత్మ నుండి వేరుకాదనయు-చిదాత్మకును పరమాత్మకును ఏకీభావము శాస్త్రాదులలో చెప్పబడినది.

# సమాధి

ఈ విషయములో చాలమంది పొరపాటుగా అభిప్రాయ పడుచున్నారు-ఏమనగా వాయునిరోధముచేసి కాషమువలె పడియుండుటయు, బ్రహ్మ, విష్ణు, శివ ఇత్యాదిరూపముల యందు మనస్సు నిలిపి స్పృహలేకుండా ఉండుట సమాధియని భ్రమింతురు. కాని సమాధి యనగా నాశనముచేయుట యని అర్థము. జీవునికి గల అజ్ఞానముచేత గలిగిన మమతాహంకారము జ్ఞానముచేత నాశమైనందున, తానను పరమాత్మయందు ఐక్యత పొందినందున నానాత్వభావన నశించి ఏకమైన పరబ్రహ్మ తాననే దృఢజ్ఞానము కలిగినందున కలిగిన ఆనందములో నుండుట సమాధి స్థితి, ఇట్టి స్థితిని పొందుటకు వాయునిరోధము చేసినందున తనలోననున్న జీవశక్తియై ప్రకాశమైన జ్ఞానమునకున్న ఊర్ధ్వగతి నశించినందున అంధకారములోనుండును గాని, జ్ఞానము కలుగదు-మరియు, నిద్రలోను, మూర్ఛలోను మనస్సు లేకపోయినను దానిని సమాధియని యెట్లు అనరాదో అట్లనే వాయు నిరోధముచేతను, విగ్రహాదులయందు మనస్సు నిరోధించుటను సమాధి యనరాదు. "సమాదిస్సమతావస్థా జీవాత్మ పరమాత్మనోః" అని శ్రుతి.

పైన ఉదహరించిన అజ్ఞానమువలన గలిగిన విపరీత జ్ఞానము నశించి తన్నుతానెరుగుటకు తనలోనున్న ప్రకాశమైన జ్ఞానమును తనలో నిలిపి ఊర్ధ్వముఖముగాచేసి అభ్యసించినందున ఆ తెలియగు జ్ఞానముచేత తనలో భ్రూమధ్యనున్న తేజోనారాయణుని దర్శించుట భక్తి. ఇటువంటి భక్తివలన జ్ఞానము కలుగునని శాస్త్రములలో చెప్పుటకు కారణము. ఇటువంటి భక్తిమార్గమును గురించి శ్రీకృష్ణపరమాత్మ ఉద్ధవునికి (భాగవతము-ఏకాదశస్కంధములో) ఉపదేశించిరి. మరియు దీనినే వ్యాసమహర్షి తన కుమారుడగు శుకమహర్షికి ఉపదేశించియున్నారు, యిట్లనే ఆదిశంకరులవారును "స్వస్వరూపాను సంధానంభక్తి రిత్యభిధీయతే" యనిభోధించిరి, యీ యదార్థమును తెలియక విగ్రహాదులను పూజించుట భక్తియని తలంచినందున యదార్థస్థితిని పొందకుండా పాడైపోవుచున్నారు.

# ప్రాణాయామము

ఈ విషయములో యదార్థము నెరుగక చాల జనులు తప్పు మార్గముగా అభ్యసించుటవలన అనేక విధములగు రోగములకు గురియగుచున్నారు, అందువలన ప్రాణాయామమభ్యసించుటకు చాల భయపడుచున్నారు, ప్రాణాయామమన రేచక పూరక కుంభకములని శాస్త్రాదులో చెప్పబడియున్నది, మరియును (Inhaling & Exhaling) (Brathing Exercises) ప్రాణాయామమని ఇంగ్లీషు పరిజ్ఞానము గల కొందరు అభిప్రాయపడుచు జనులకు అట్లుబోధించి తప్పుమార్గమున ప్రవేశ పెట్టినందున చాల బాధలకు కారణమగుచున్నది.పైన చెప్పిన రేచక పూరక కుంభకమును గురించి తప్పు అభిప్రాయపడి బయటనున్న గాలిని లోనికి పీల్చి స్తంభింపచేసి, మరల బయటకు విడుస్తూ-ఇట్లు అభ్యసింతురు. ఇటువంటి అభ్యసము వలన, వాయువు లోపల స్థంభించినందున,ఊర్ధ్వముఖముగా వెళ్ళుచున్న ప్రాణగతిని ఆపినందున,Heart నిలిచినందున అది మనోనిరోధముకానేరదు, గాని ఇటువంటి అభ్యాసము వలన వాయువులోన స్థంభించినందున ప్రేగులు ఉబ్బి అజీర్తి మొదలగు రోగములు గల్గి శరీరారోగ్యము పాడగును. గనుకనే హఠయోగము వలన మనో నిరోధము కొరకు ప్రయత్నించువారు ముక్తికోపనిషత్తు నందు నిందింప బడుచున్నారు. ప్రాణాయామమువలన ప్రాణజయము కల్గినందున మనోజయము గలుగుననియు,అందువలన జ్ఞానము కలుగుననియు చెప్పబడియున్నది.శృతి "విమూఢా:కర్తుముద్యుక్తాయే హఠాచ్చేతసోజయం। తేనిబధ్నన్తి నాగేంద్రం మన్మత్తబినతంతుభి: ॥ ద్వే బీజే చిత్తవృక్షస్య ప్రాణస్పంద నవాసనే। ఏకస్మిన్‌శ్చతయో: క్షీణేక్షిప్రంద్వే ఆపి నశ్యత: ॥"

గనుక మనలోనుండి ఊర్ధ్వముఖముగాను, క్రిందగాను గతించుచున్న దానినే ప్రాణమనియు,అపానమనియు చెప్పవలెను.

"ఊర్ధ్వం ప్రాణమున్న యత్యపానం"-ఇట్టి ప్రాణాపాన గతివలన (Heart beating) గుండెకొట్టుకొను (Inhalation& Exhalation) ఉచ్ఛ్వాస నిశ్వాసములు కలుగుచున్నవి. ఏకారణమువలన Inhalation అది పూరకమున్నూ, దేనివలన Exhalation కలుగుచున్నదో అది రేచకమున్నూ పైప్రానము చలనము లేకుండా ఊర్ధ్వముఖముగా నుండుట కుంభమనియు చెప్పవలెను. ఈ యదార్థము తెలియకుండగా బయటనున్న గాలిని పీల్చి కుంభించుట ప్రాణాయామము కానేరదు.

శృతి॥ హంస హంసేతి మంత్రోయం సర్వైర్జీవశ్చ జప్యతే ।
గురువాక్యాత్సు ఘమ్నాయాం విపరీతో భవేజప: ॥

గనుక హంసజపము, ప్రాణాయామము అనునవి వేరువేరు కాదు, పైన ఉదహరించినట్లు గురు ముఖత: తెలుసుకొని అభ్యసించినందున జ్ఞానము కలిగి మోక్షమును సిద్ధించును.

గీత॥ ప్రాణాపానౌ సమౌ కృత్వానాసాభ్యంతర చారిణౌ॥ 5 అ. 27 శ్లో॥
యతేంద్రియ మనో బుద్ధి:ర్మునిర్మోక్ష పరాయణ:।
విగతేచ్ఛాభయక్రోదో, యస్సదా ముక్త ఏవస: ॥ 5 అ. 28 శ్లో॥

గీత॥ భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
సతం పరం పురుష ముపైతి దివ్యమ్, 8 అ. 10 శ్లో॥

శృతి॥ శతంచైకాచ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధాన మభి
నిస్సృతైకాతయోర్ధ్వమాయన్న మృతత్వ మేతి విష్వజ్ఞన్యా
ఉత్క్ర మణీ భవంతి-॥కఠో॥

బ్రహ్మగీత: ప్రాణాపానౌ నిశ్చయబుద్ధ్యా హృదిరుధ్యాఛిత్వా సర్వం
సంశయ బంధం విషయోద్ధాన్ ;

మనమొక విషయమును గురించి గాడముగా ఆలోచించు సమయమున మనలోనున్న ప్రాణము చలనము లేకుండగా యున్నందున బయటను వ్యాపకము లేక లోనుండి ఊర్ధ్వముగా గతించుమన్నందున ఆలోచింప బడుచున్న విషయము మనకు గ్రాహ్యమగుచున్నది. మరియు పది లేక యిరువది సంవత్సరముల క్రిందట జరిగి, మనము మరచిపోయిన విషయము గూడ ఆలోచించినందున జ్ఞప్తికి తెచ్చుకొనగలుగుదుము, కారణమేమన ప్రాణము ప్రకాశము గలది. అందుచేతనే వేదమునందు ప్రాణమునకు హిరణ్య గర్భుడని చెప్పబడియున్నది. అట్లున్న ప్రాణము చలనము లేకుండగా, బయటకు వ్యాపించక లోనుండి ఊర్ధ్వముగా నున్నందున తెలివిగలిగి మరిచిపోయిన విషయమును జ్ఞప్తికి తెచ్చుగలుగుచున్నాము. ఇట్లున్న ప్రాణమును సదా ఊర్ధ్వ ముఖముగా త్రిప్పి అభ్యసించినందున భ్రూమధ్యంబున క్రింద ముఖముగానున్న సుషమ్నాయందు ప్రవేశపెట్టినందున అజ్ఞానము నశించి మోక్షము కలుగును. భ్రూమధ్యంబున క్రిందు ముఖముగా నుండుటవలననే దక్షిణామూర్తియని గరుని చెప్పుటకు కారణము, ప్రానాయామము వలననే ఇంద్రియ నిగ్రహించుట అవశ్యకమనియు, అట్లు కినియెడల జ్ఞానము కలుగదనియు సర్వశాస్త్రములను ఘోషించు చున్నవి. గనుక గురుముఖము నుండి యదార్ధ మార్గమును తెలుసుకొని తనలోనున్న ప్రాణమును ఆయామముచేసి భ్రూమధ్యంబున చేర్చుట వలన జ్ఞానము కలిగి మోక్షము కలుగును.

## పా ద పూ జ

పాదమనగ స్ధనములేక గమనము గలది గనుక పాదము అని అర్ధము. కాష్ఠతుల్యమగు పాదములను సూజించుట పాదపూజ కానేరదు. ఈ శరీరము జీవుడు నివశించు యిల్లు మాత్రమే, యింటిలోనివారిని పూజింపదలచి యింటినే పూజించువారెందైన గలరా ? గనుక పాదపూజ యనగ ఈ శరీరములో భూమధ్యస్థానమందున్న తురీయుడను పేరుగల మహాతేజస్సే. గురువు అయిన నారాయణుడు జాగ్రత్, స్వప్న, సుఘప్త్యాది స్ధానత్రయయున ప్రకాశించుచు గమించుచుండును, కాని స్ధాన త్రయాది ప్రపంచము నతిక్రమించినది నాలుగోపాదమయినది, తురీయము, ఆ తురీయుని ప్రసాదముచేతనే సంసార నివృత్తి కలుగును. అందుచేత గురువైన తురీయుని యందు మనస్సు నిలుపపుట పాదపూజ అని అర్ధము. ఈ యదార్ధమును గ్రహించచక మమతాహంకారములు గల (అనగా నేను గురువు,యితరులు మా శిష్యులు అనే) బేధబుద్ధితో కూడుకొని రూ. 1116 /- లేక రూ. 116 /- లు పాదపూజ చేయుటకు కట్నములు కావలెనని చెప్పి శిష్యుల ధనము అపహరించి  పేరు ప్రఖ్యాతుల కొరకు ప్రయత్నములు చేయుచున్నవారు. ఆజ్ఞానులగుటవలన అట్టివారి పాదముల పూజించుట, వారినుండి ఉపదేశము పొందుట బూడిదలో పన్నీరు పోసినట్లు నిష్ప్రయోజనమే.

ఒకనాడు విశ్వామిత్రులవారు, తనకు మహావిష్ణువు ఆసనము ఈయక వశిష్టులవారికి యిచ్చినందున దానికి కారణమేమని అడుగా విష్ణువు వారిరువుతోను ''మీరిరువురును వెళ్ళి రేపటి దినమున మీ పాదములు వెయ్యి జనులచేత కడిగించుకొనిరండ''ని యాజ్ఞాపించిరి. విష్ణుఆజ్ఞ ప్రకారము విశ్వామిత్రులవారు వెంటనే వెయ్యి జనులచేత తన పాదములను కడిగించుకొని వచ్చిరి. గాని వశిష్ఠులవారు పిపీలికాది బ్రహ్మ పర్యంతము తనకంటె తక్కువవారు కనుపించక పోవుటచేత తన పాదములు కడుగుట కెవ్వరును కనుపించక పోవుటచేత తన పాదములు కడుగుట కెవ్వరును కనుపించక పోవుటచేత విష్ణుఆజ్ఞను గూర్చి ఆలోచించుచుండగ, బార్య అయిన అరుంధతి వారి ఆలోచనకు కారణమడుగ, పైసంగతులను వశిష్ఠ మహర్షి చెప్పిరి, దానికి ఆమె ''నేను మీ పాదములు కడిగెద'' నని చెప్పినను దానికి కూడ యిష్టపడక పోవుటవలన, వివాహకాలమున పాణిగ్రహణ సమయమున భర్తచేయి పైనను, భార్యచేయి క్రిందను వుండునని ఆమె సాదృశ్యము తెచ్చినది. దానికి వశిష్టులు అంగీకరించి తన భార్యచేత మాత్రము పాద ప్రక్షాళనము చేయించుకుని మరునాడు విష్ణుసన్నిధానమునకు వెళ్ళిరి.

విష్ణువు ప్రప్రథమమున విశ్వామిత్రుని అడిగినందున వెయ్యి జనులచేత తన పాదములు కడిగించుకొనుట అయినదని బదులు చెప్పిరి. వశిష్ఠులవారినడుగగావారు పైదహరించిన సమాధానము చెప్పిరి, అప్పుడు విష్ణువు విశ్వామిత్రునిజూచి మీకింకను మమతాహంకారములున్నందున సర్వత్రబ్రహ్మ దర్శనము కలుగలేదు, గాన మీకు నేను ఆసనము నీయక పోతిననియు, వశిష్ఠులవారికి సర్వత్ర బ్రహ్మదర్శనము కలిగినందున వారికి ఆసనము యిచ్చితిననియు, సమాధానము చెప్పిరి. గనుక సర్వత్ర బ్రహ్మదర్శనము గలవారే జ్ఞానులు, అట్టివారినుండి యువదేశము పొందిన జ్ఞానము లభించును. దీనినే గీతలో ''జ్ఞానిన: తత్వ దర్శిన:'' ఇట్టి జ్ఞానులనుండి జ్ఞానమును తెలుసుకొనవలెనని చెప్పబడియున్నది. బ్రహ్మవేత్తల దృష్టియందు భేద భావముండదు, గనుక పాదములు కడుగువారు, కడించుకొను వారు అన్న భేద బుద్ధి యుండదు. గనుక బ్రహ్మవేత్తలు యిట్టి పాదపూజ యెన్నడును చేయించరు.

సం పూ ర్ణం